# అందగత్తె

[ పులిపాక జగన్నాధరావు ]

లోకం తన విశాల నేత్రాలను చలనం ధీరత్వపు స్పర్శతో కూడిన ఆశ్చర్యంతో మరింత విశాలం చేయగా, కోమలపాదాల తెగ కేవలము కోమలమే గాక కపటత్వముగల హృదయాలతో అసూయతో చూడగా, ధీరత్వము గాంభీర్యముగల తెగ తమ యీడును ద్వేషంతో చూడగా, దేవతలు యెప్పుడూ కలుగవంతటి ప్రమోదం పులకరింపుతో తమ అందాలను హారతులతో అలంకరించగా, మార్బుల్, నిర్మల నదీజలము, దర్పణము ప్రతబింబింపచేయగల తమ శక్తిని, పుష్పాలు తమ మృదుత్వాన్ని, తేనెపట్టు, చెఱకు తమ మాధుర్యాన్ని లజ్జతో సిగ్గుగా చూడగా అందగత్తె అతీతపు అందంలో అతిగా అలరసాగింది, సౌందర్యపు అతీతత్వానికి ధగధగ మెరయసాగింది.

కన్నకడుపును కాంచగానే, కమలిని కంపరంతో కాతురి కంఠాభరణంగా, కాంచనపుమాలగా కన్నీళ్లను కూర్చింది. అన్ని ఆనందాశ్రువుల అలకతో, ఆహ్లాదంతో ఆమె అమరజీవిఅయిపోయింది కాని పోషణ, స్వయంవర సమయాలలో భర్త బాధను భరించుటకో, అన్నట్లు జీవితయింది. మంత్రసాన్ల మంత్రమో అన్నట్లు మణిదీపికలు మాయమవ్వగా, అందగత్తె సౌందర్యప్రభలే దివిటీలయినై. మంత్రసాన్లు చూడగా, కాంచగా అందగత్తె పక్కున నవ్వింది.

ఈడు రాకమునుపే అందగత్తె అంతఃపుర వీధులలో ఆడుకొనకపోవటమటుంచితే, వినోదానికి, నాట్యాలకు, విహారాలకు పరిజనుల ముందుకే వెళ్లలేకపోయేది. ఆమె తెగ మనుష్యులే, ఆమెనే పెద్ద అదృష్టముగా యెప్పుడో కాంచగానే, ప్రతిమల్లాగున చేతలుమానేవారు. చేతలుమానిన ఆజీవులను చూడగానే, కన్నవాళ్లు సిగ్గుపడేవారు; సిగ్గును మించిన పిల్లరక్షణ వారిని ఆమెను దాదాపు మరుగు పరిచేటట్లు చేసింది.

కాని పరిచితులగు పరిజనుల పలుకులనుంచి కన్నవాళ్ళు తప్పించుకోలేకపోయారు. వారామెను చిదిపి దీపంపెట్టవచ్చునన్నారు. విశ్వాసాన్ని మోహింపచేయగలదన్నారు. వీణెలు ఆమె పలుకులకు సిగ్గుతో తలలు వంచుకుంటున్నై అన్నారు. మారునివింటివొంపే ఆమె పెదవుల ఆకృతి, గులాబీ రేఖ అన్నారు. తల్లి తన తపస్సంతా ధారపోసే యీ తల్లిని కన్నదన్నారు. పచ్చని నుదురును, మైకముక్రమ్మి విశాలములై వశీకరణశక్తిగల నల్లని కనుబొమ్మలను, యెర్రని పెదవులను కాంచిన ఫలితానికే ప్రకృతి ప్రతిదినమూ మాలనుగ్రుచ్చవలెనన్నారు. వరుడు తన నీడను తానుకాంచే, ఆ ప్రతిబింబింపచేయగల శరీరానికి కుబేరుడి కాంచనం తప్పక కంపిస్తుదన్నారు. పలువరుస సౌందర్యానికీ, ముత్యాల్లాంటి అరుదైన పలుకులకు యితిహాసాలలో, చరిత్రలలో దేవుడినేసాటి యేదో చెప్పమన్నారు. అందాన్ని అగణితికంగా గల అప్సరాలు, అమాయకురాలు, అన్నపూర్ణ అగు అందగత్తె మృదుత్వానికి శయ్యలై మృదువైన పూవులే ములుకులై ముళ్లయిపోతవన్నారు. ఇవి పొగడ్తలుకాకపోయినా, కన్నవాళ్లు ప్రతిదినము పొగడ్త వేరు ప్రపంచములో, భూమిలో లేకుండా పోవాలనుకునేవారు, బీదగృహములో జన్మిస్తే తమ తల్లి స్థితి నూహించి కన్నీళ్లుపెట్టుకునేవారు.

పలుకుల నర్థముచేసుకునే పాపిడి రాగానే, తనను చూడటానికి పరిజనులు వేసే పాచికలకు, తన పాటకు వారి ప్రమోదపు ప్రవహింపులకు, పులకరింపుకు, పద్మపత్రాయతనేత్ర పాటనాపేది. లజ్జతో వీణెను మీటటాన్ని ఆపగానే, రజనీకరానన గులాబీ రేఖ నూహించి మరింత ఆతురతపడేవారు.

ఉద్యానవనానికి యెప్పుడో అందగత్తె విహారానికి పోతే, వెన్నెలకాంతులు మాయమయ్యేవి. షోడశ కళాపరిపూర్ణుడగు చంద్రుడు ఆమె శరీరము కందిపోతుందనే జాలితోను, ఆమెను చూడటానికి సిగ్గుతోను మరుగుపడేవాడు.

స్వయంవరమప్పుడు కమలిని, ముఖ్యంగా కన్నవాడు కోట్లమందిలో కూతురికనులకు యెవరూ కానప్పుడు, ఆకారణంగా కూతురి యెవరి కంఠాభరణం కాకపోగా, వారు కోపదారులైపోతారనుకున్నప్పుడు, కంపించారు కాని వరులు ఆమెను కాంచినంత మాత్రానే తమ జీవితకాలమంతా పవిత్రమైనదన్నారు. తరువాత ధర్మపరులైనవారు, అందగత్తె తమలో యెవరిని చేపట్టినా సహించలేకపోయేవారమని నవ్వుతూ హృదయాలతో అని, తమలో అంత అసూయను రేకెత్తించగలిగిన సౌందర్యానికి ఆశ్చర్యపోతూ, అది జరగనందుకు ఆనందంతో తిరిగి పోయారు. కమలిని కూతురును హృదయానికి హత్తుకున్నది. కూతురిచెలులు, వరులు అందగత్తె అంత కొద్ది అలంకారానికే యెట్లు అంధకారంలో నిల్చున్నది. అతీతపుఆశ్చర్యం కనబర్చింది చెప్పి, న్యాయానికి వారందరి కాంతులు వొక్కరు ధరించినా అందగత్తెకు సూర్యునకు సన్నని దీపపువెలుగుకు పోల్చి చెప్పినప్పుడు, ఆమె యెందుకో కంపించింది.

దేవతలు తమ మణుల అందాలతో కూర్చిన సృష్టికి విపత్తు నూహించారు. దేవుని మొరపెట్టుకొని గుణవయోశీలముల చేత మించినవానిని జన్మింపచేసినా, యీడుప్రశ్న కలతపెట్టగా వారు మూగవారైపోయారు. ఇతడికి వివాహపువయస్సు వచ్చేసరికి అందగత్తె దానిమ్మగింజలవంటి పలువరుస, ఆశాపూరితమైన మనస్సు, కాంతివంతములగు చెక్కిళ్ళకు మూలమైన మంచియవ్వనం క్షీణకాంతుల అందంలో ప్రవహిస్తుందనుకోగా, వారు అందగత్తె శరీరనిర్మాణానికి ఉద్రేకాన్ని అతిగా మిళితం చేశారు.

వసంతరుతువరుదెంచింది. పుష్పాలు వికసించినై. ఇందిందిరలు తమ ప్రియులను పిలవటంలో, మనోరంజకంగా, గానం నృత్యం చేస్తునై. తమ

USE ★ ALWAYS

TRIBAL CALAVAR SOAP

★

Palace Soap Works:
No. 9, Acharappan St.,
G. T. MADRAS.

అందాలు చంద్రునిముందు నక్షత్రాల పోలికలో వుండగా, రంభాఊర్వశీలు తమ అందాలకు యెవ్వడో లజ్జచెందారు. తిరిగి స్వయంవరము కొన్నాళ్ళకే, అవును, యీసారి అందగత్తె యెవరినో వొకరిని తప్పకవరిస్తుంది. కమలిని కూతురిలోని ఉద్రేకాన్ని గమనించిన ఫలితమే యీనిర్ణయ మనుకుంటాను.

ఉద్రేకం అతిగా మిళితమైన తరువాత తుమ్మెద గానబలిమికి ప్రతిగా, అందగత్తె దర్పణ మందు స్నానసమయాన, తన పెదవులను, నుదురును, వక్షాన్ని, చేతులను, పాదాలను, గోళ్ళకొనలను చూసి చకితురాలయింది. చాలకాలం క్రిందట యెప్పుడో దర్పణము చూడటానికి, యిప్పటికి వ్యత్యాసం యెంతో వున్నది. ఇది వసంతఋతువు యవ్వనదశ, ఉద్రేకం మిళితమైనకాలము అత్యురంకుచాభోగ అగు అందగత్తె తనవక్షాన్ని చేతులతో తాకింది. చేతులను పెదవులతో ముద్దిడుకున్నది. ఉన్నతము లగు పయోధరములను అగాధమువంటి నేత్రాలతో చూసుకున్నది. నడుమును చేతులతో వొత్తుకుంటూ ముఖ్యభాగాన్ని దాచుకున్నది. ఆమె పెదవులను,నుదురును, కేశాలను ముద్దుడికునే ప్రయత్నం విఫలము కాగా, ముత్యాల్లాంటి కన్నీళ్ళను యెప్పుడూ విచారించని అందగత్తె,తనకొరకే కార్చుకున్నది. వక్షాన్ని గాఢంగా ముద్దిడుకునే ప్రయత్నంలో ఆమె తన రక్తాన్నే చూసుకున్నది. తరువాత అందగత్తె నృత్యా దేవతలందరు అణువణువులై చూచారు. భంగిమలందలి నేర్పుకు, నగ్నసౌందర్యానికి రంభా ఊర్వశీలు యేమీ శబ్దంచేయక ఆమె పాదాలను ముద్దిడుకుందా మనుకున్నారు కాని, సృష్టి దేనిని వొప్పుకోలేదు. నగ్ననృత్యమంతు ముఖ్యాంగాన్ని దాచుకుంటూనే దేవతల ఆనందమందలి అతీత్వంలో పులకరించటానికి ఫలితంగా శబ్దం చేయగానే, అందగత్తె అప్పటి భంగిమలో ముఖ్యాంగాన్ని దృశ్యము చేయుటలో కెవ్వున కేక వేసింది. అట్లు అప్రతిమానురాలు,పవిత్రురాలగు అందగత్తె అంతరించగా, దేవతలు కొంత నణుచుకొనజాలని బలహీనతలో ఆమె పాదాలను ముద్దిడసాగారు ; మరి దేనికనో దేవుడు చిన్నగా నవ్వాడు.


# EAST & WEST

ONE OF INDIA'S OLDEST AND MOST RESPECTED INSURANCE COMPANIES

**NOW**

UNDER MOST PROGRESSIVE MANAGEMENT

| | | | | |
|---|---|---|---|---|
| Life Insurance in force | ... | ... | Rs- | 2,00,00,000 |
| Total Assets ... | ... | ... | ,, | 43'00,000 |
| Income ... | ... | ... | ,, | 10,00.000 |
| Life Funds ... | ... | ... | ,, | 35,00,000 |
| Claims Paid ... | ... | ... | ,, | 20,00,000 |

*War risk on civilian lives residing in India covered without any extra premium*

**EAST & WEST INSURANCE Co., Ltd.,**

*"East & West Building" Appolo Street, Fort Bombay.*

*For particulars, please apply to:—*

**J. S. REDDY,** *Branch Secretary.*

*"East & West Building" (Opposite to High Court.)*

**ESPLANADE, MADRAS.**

Very shortly **Eest & West** will start writing business in Fire, Marine, Accident and other lines of general Insurance.